తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-26- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 30 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి



## ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

- జాప్యం విచారంతో పిటిషన్‌లు, హైకోర్టు స్పందన
- సోమవారం విచారణ, బుధవారం తీర్పు రిజర్వ్
- ఉదాసీనతపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- పంచాయతీ గడువు ముగిసినా ఎందుకు ఎన్నికలు జరగలేదని ప్రశ్న
- ఆర్టికల్స్ 243, 243E ఉల్లంఘనపై పిటిషనర్లు ఆక్షేపణ
- కులగణన సర్వేతో ప్రభుత్వానికి సమయం కావాలని విన్నవన
- ఎన్నికల సంఘానికి అదనంగా 60 రోజుల గడువు కోరడం
- ఆరు నెలల గడువు లోపలే ఎన్నికలు జరగాల్సిన రాజ్యాంగ నిబంధన ఉల్లంఘనపై న్యాయస్థానం ఆగ్రహం

2లో..

# బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

- బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్
- బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ ప్రచారాలు పూర్తిగా అవాస్తవమన్న టీపీసీసీ చీఫ్
- గత ప్రభుత్వం ఎన్నికల కోసమే పథకాలు తెచ్చిందని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపించాం
- కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని వెల్లడి

2లో..



# చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం





- ఈ నెల(జూన్)30వ తేదీన ప్రజాభవన్‌లో బంకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బంకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో..

# ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక మలుపు

- అధికారి అరవింద్‌కు మరోసారి ఏసీబీ పిలుపు!
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రెండుసార్లు విచారించిన ఏసీబీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో సంచలన సృష్టిస్తోన్న ఫార్ములా ఈ రేస్ కేసులో మరోసారి ఐఏఎస్ అరవిందు కుమార్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో అరవింద్ కుమార్ పలుమార్లు ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు.

మిగతా 2లో..



# స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు

- హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోంది
- సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదు
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్



ఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.

మిగతా 2లో..




# రికార్డ్ క్రియేట్ చేసిన తెలంగాణ పోలీసులు!

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


తెలంగాణ పోలీసులను వరుస అవార్డులు వరిస్తున్నాయి. ఇటీవలే జాతీయ స్థాయిలో అత్యుత్తమ పోలీసింగ్ నిర్వహిస్తున్న కేటగిరీలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్ర పోలీసు శాఖ తాజాగా మరో అవార్డును చేజిక్కించుకుంది. పాస్ పోర్ట్ అప్లికేషన్ వేరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచారు. రాష్ట్ర పోలీసులు రూపొందించిన ''వెరీ ఫాస్ట్'' అనే పాస్ట్ పోస్ట్ వెరికిఫికేషన్ యాప్‌కు గాను ''బెస్ట్ సర్వీస్'' అవార్డు దక్కింది.

మిగతా 2లో..

# బంగాళాఖాతంలో అల్పపీడనం

తెలంగాణకు ఐదురోజులు వర్ష సూచన

2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటామని అన్నారు. ఈ నెల(జూన్) 30వ తేదీన ప్రజాభవన్‌లో బంకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడిరచారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మొహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

## ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

- జాప్యం విచారంతో పిటిషన్‌లు, హైకోర్టు స్పందన
- సోమవారం విచారణ, బుధవారం తీర్పు రిజర్వ్
- ఉదాసీనతపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- పంచాయతీ గడువు ముగిసినా ఎందుకు ఎన్నికలు జరగలేదని ప్రశ్న
- ఆర్టికల్స్ 243, 243E ఉల్లంఘనపై పిటిషనర్లు ఆక్షేపణ
- కులగణన సర్వేతో ప్రభుత్వానికి సమయం కావాలని విన్నవన
- ఎన్నికల సంఘానికి అదనంగా 60 రోజుల గడువు కోరడం
- ఆరు నెలల గడువు లోపలే ఎన్నికలు జరగాల్సిన రాజ్యాంగ నిబంధన ఉల్లంఘనపై న్యాయస్థానం ఆగ్రహం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఇప్పటికైనా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పలువురు రిట్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లపై గత సోమవారం విచారణ జరిపిన హైకోర్టు తీర్పును బుధవారానికి రిజర్వ్ చేసింది. ఇవాళ తీర్పు వెలువరిస్తూ మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. సోమవారం విచారణ సందర్భంగా హైకోర్టు..రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదాసీన వైఖరిపై సీరియస్‌గా స్పందించింది. పంచాయతీల గడువు 2024 జనవరి 31 నాటికే ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదని ప్రశ్నించింది. కాగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జాప్యం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, ఆర్టికల్ 243 లకు విరుద్ధమని పిటిషనర్‌లు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతున్నందున ఎన్నికల నిర్వహణకు తమకు మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరింది. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు తమకు అదనంగా మరో 60 రోజుల సమయం ఇవ్వాలని కోర్టుకు విన్నవించింది. అయితే పంచాయతీ ఎన్నికల గడువు ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా నిర్వహించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని జస్టిస్ మాధవీ దేవి నిలదేశారు.

# బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ''కాంగ్రెస్ హయాంలోరాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది. దీనికి నిదర్శనమే హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా దళితబంధు పథకాన్ని తీసుకురావడం'' అని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, కేవలం 18 నెలల తమ కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ అభివృద్ధి చేసి చూపించామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ''పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వారి పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో ప్రజలందరికీ బాగా తెలుసు. రాష్ట్ర ప్రజల అవసరాలను, రాష్ట్ర హక్కులను గత ప్రభుత్వం పూర్తిగా తాకట్టుపెట్టింది'' అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే దీనిపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరించి, భారాస చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.





# ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

అరవింద్ కుమార్ నుండి ఏసీబీ అధికారులు ఈ కేసుకు సంబంధించి కీలక సమాచారాన్ని గతంలో రాబట్టారు. ఆయన స్టేట్‌మెంట్లను సైతం ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. తాజాగా మరోసారి విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. అయితే కొద్ది రోజులపాటు సెలవు నిమిత్తం అరవింద్ కుమార్ విదేశాలకు వెళ్లారు. జూన్ 30వ తేదీన అరవింద్ కుమార్ సెలవు గడువు ముగుస్తుంది. తిరిగి ఆయన హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ నేపథ్యంలో జూలై 1న తమ ఎదుట విచారణకు హాజరు కావాల్సిందిగా తాజాగా ఐఏఎస్ అరవింద్ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసు వ్యవహారంలో డ్రాఫ్టింగ్ దగ్గర నుండి అన్నితానై, అరవింద్ కుమార్ వ్యవహరించారు. ఇప్పటి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రెండుసార్లు విచారించిన ఏసీబీ, కేటీఆర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మరోసారి అరవింద్ కుమార్ ను విచారించాలని నిర్ణయించింది. గత విచారణలో భాగంగా అగ్రిమెంట్ల వ్యవహారం అంతా అప్పటి అధికారులు చూసుకున్నారని కేటీఆర్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్టు సమాచారం. దీంతో అప్పటి ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న అరవింద్ కుమార్‌ను ఏసీబీ విచారణకు పిలవడం ప్రాముఖ్యత సంతరించుకుంది. కొద్ది రోజుల క్రితం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన నేపథ్యంలో అరవింద్ కుమార్ కనిపించటం లేదంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అయితే తాను ప్రభుత్వ అనుమతితోనే విదేశాలకు వెళ్లినట్లు ఒక జీవో సైతం బయటికి వచ్చింది. దాని ప్రకారం జూన్ 30 వరకు అరవింద్ కుమార్ సెలవుల్లో ఉండగా జూలై ఒకటో తారీఖున ఆయన విచారణకి హాజరుకానున్నారు. కాగా, ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను నిందితుడుగా ఏసీబీ చేర్చింది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని అన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. 40 శాతం బీసీ కులగణన హైదరాబాద్‌లో జరగలేదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పరిశీలిస్తుందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కాళేశ్వరం కమిషన్ సీరియల్‌గా నడుస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అయిందని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి జరిగి ఉండొచ్చని.. తాను అప్పుడు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఫార్ములా ఈ రేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏడాది కాలం నుంచి సాగదీస్తున్నారని విమర్శించారు. అసలు ఈ కేసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ ఫార్ములా రేస్ కేసులను సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



# రికార్డ్ క్రియేట్ చేసిన తెలంగాణ పోలీసులు!

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా ఢిల్లీలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరిటా చేతుల మీదుగా ఉత్తమ సేవా ధ్రువీకరణ పత్రాన్ని తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్ బి. శివధర్ రెడ్డి అందుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర పోలీసులు రూపొందించిన ఈ '' వెరీ ఫాస్ట్'' యాప్ పాస్ పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు. దీని సహాయంతో దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం మూడు రోజుల్లోనే పాస్ పోర్ట్ వేరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయొచ్చన్నారు. ఈ యాప్ ద్వారా రోజుకు సరాసరిన 2 వేలకు పైగా అప్లికేషన్‌లు పరిశీలిస్తున్నామని, ఏడాదికి 8 లక్షలకుపైగా పాస్‌పోర్టులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ యాప్ పనితీరుపై పాస్‌పోర్ట్ అప్లై చేసుకున్న వారిలో 95 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వాయువ్య బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 7.6 కిలో మీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వొంగి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ దీని ప్రభావం రాగల 24గంటల్లో ఆ ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, పెద్దపల్లి, ఖమ్మం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని చెప్పింది. శుక్రవారం ఉరుములు, మెరుపులు, గంటకు 3040 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని పేర్కొంది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట,



జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడుతాయని వివరించింది.





# అసహనంతో మాట్లాడుతున్నారు ప్రతిపక్షాలు

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు

- కడియం శ్రీహరి
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా, రైతు సంక్షేమ ప్రభుత్వం
- తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట.
- గడిచిన ఏడాదిన్నరలోనే వ్యవసాయ రంగానికి 1లక్షా 4వేల కోట్లు ఖర్చు
- బీజేపీ, బిఆరఎస్ పార్టీలు అసహనంతో మాట్లాడుతున్నాయి.
- చేతకాని దద్దమ్మలు తెలంగాణ కేంద్ర మంత్రులు.
- 11ఏళ్లలో బీజేపీ తెలంగాణకు అదనంగా రూపాయి ఇవ్వలేదు.
- బిఆర్ఎస్ 10ఏళ్ళు అధికారంలో అవినీతి, అక్రమాలె



ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ, గడిచిన 9రోజులలోనే సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రైతు భరోసా అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం శివునిపల్లి లోని వ్యవసాయ మార్కెట్ నందు 2కోట్ల 12లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ఆధునిక బిగ్ కవర్ షెడ్డును ప్రారంభించారు.
అనంతరం ఇందిరమ్మ మైనారిటీ మహిళా పథకం ద్వారా 13మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24లక్షల 78వేల 500రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.
తదనంతరం ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీకి, అధికారులకు సూచించారు. మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని అప్పుడే రైతులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విత్తనాలు, ఎరువులు మార్కెట్ ఆవరణలో అందుబాటులో ఉంచాలని, అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున, నా తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1లక్షా 4వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో ఇంత పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేయడం రికార్డు అని తెలిపారు. గడిచిన 9రోజులలో సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయన్ని అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. దింతో పాటు సన్నాలు పండించే రైతులను ప్రోత్సాహించడని క్వింటాకు 500బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాల నోరు ముయించే విధంగా చేసి చూపెడుతామని స్పష్టం చేశారు.

**ప్రతిపక్షాలది చౌక బారు విమర్శలు**

ఇన్ని రకాల ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చౌక బారు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతు రుణ మాఫీ పై బీజేపీ చేస్తున్న విమర్శలు చుస్తే చేతకాని సన్నాసులు మాట్లాడే మాట్లాలాగా అనిపిస్తున్నాయని ఏద్దేవా చేశారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలో రైతు రుణ మాఫీ చేశారా అని ప్రశ్నించారు. బీజేపీ, బిఆరఎస్ పార్టీలు అధికారంలోకి రావాలని ఒకరు, అధికారం కోల్పోయమని ఇంకొకరు అసహనంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 11ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ పై వివక్ష చూపుతోందని, బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బిఆర్ ఎస్ 10ఏళ్ళు అధికారాన్ని అడ్డు పెట్టుకొని విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు, రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని, అండగా నిలవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో నాణ్యమైన విద్య జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు





స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల రాఘవాపూర్, ప్రాథమికోన్నత పాఠశాల పామునూర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల స్టేషన ఘనపూర్ లను సందర్శించిన జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న
ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల పామునూరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుమారస్వామి తన ముగ్గురు పిల్లలను తను విద్య నేర్పే ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసినారని తెలుసుకొని వారిని శాలువాతో సత్కరించి,అందరూ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు,తదనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంని సందర్శించి, విద్యార్థినిలతో నేలపై కూర్చొని మధ్యాహ్నం భోజనాన్ని తీసుకొని విద్యార్థినులకు పాఠశాల మౌలిక వసతులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందంతో సమావేశం నిర్వహించి గురువులంటే తనకి ఎనలేని గౌరవం అని గురువుల వద్ద విద్య నేర్చుకోవడం వల్లనే ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని ఎంత పెద్ద స్థాయిలో ఉన్నాగాని గురువులను ఏనాడు మర్చిపోనని, జిల్లా స్థాయిలో అత్యధిక విద్యార్థుల నమోదును పెంచిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు అని విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ఆటలలో పాటలలో చదువులలో రాణించాలని అన్నారు,
ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మీసరగండ్ల సంపత్, ప్రధానోపాధ్యాయులు రఘుపతి, రేణుక, రజిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది గిరి, సునీత ,లవన్, జ్యోతి ,శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:





చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు.
విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తులో గొప్ప ఉద్యోగాలు సాధించుకోవచ్చు అని అన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు.
కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు నూతన మేనేజర్ గా కళ్యాణ్ రామ్ బాధ్యతలు స్వీకరణ!

- శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ.

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

సత్తుపల్లి పట్టణం జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు మేనేజర్ (ఆపరేషన్స్) కళ్యాణ్ రామ్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ 202526 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తి , ఉత్పాదకత లక్ష్యాల సాధనలో ప్రత్యేక గుర్తింపు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు సంపాదించాలని ఆకాంక్షించారు. గని ప్రగతి కోసం క్రమశిక్షణ , పట్టుదల , అంకితభావం ప్రదర్శిస్తూ సంస్థ అభ్యున్నతి కోసం పనిచేసే కార్మికులపై ప్రేమాభిమానాలు చాటుతూ వారిని మరింత ప్రోత్సహించి కార్మిక వర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని , ప్రమాద రహిత గనిగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, సీతారామరాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐ వి రెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్, నాయకులు తిరుమలరావు, రాము, నాగేందర్, కిషన్ రావు, కొమురయ్య, రమేష్, శ్రీనివాస రావు, నరేందర్, గుమ్మడి వెంకటేశ్వర్లు, గాలి వెంకటేశ్వర్లు, లింగమూర్తి, అశోక్, షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లాలో జూన్ 20 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి డ్రగ్స్ నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ.. జిల్లాలో యువత మాదక ద్రవ్యాల వినియోగం బరిన పడకుండా తల్లిదండ్రులు , అధ్యాపకులు సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం మరియు రవాణా పై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జూన్ 26న ఉదయం 7:00 కు వనపర్తి స్థానిక బాయ్స్ జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ భారి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలపారు.ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి. తదితరులుపాల్గొన్నారు.



# పెద్దమందడి మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలి

- ఆర్టీఐ మండల అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 (ఆర్టీఐ)కి అనుగుణంగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్టీఐ ఆక్టివిటీస్ ఫోరమ్ మండల అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్ ప్రభుత్వ అధికారులను కోరారు. బుధవారం ఎంపీడీఓ, తహసిల్దార్, ఎస్ఐ, వైద్యాధికారి, వ్యవసాయాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రతి కార్యాలయం ముందు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా సమాచారం అధికారి, సహాయ సమాచారం అధికారి, అప్పిలేట్ అధికారి వివరాలు పేరు, ఫోన్ నంబర్ ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు చట్టబద్ధంగా సమాచారాన్ని కోరే హక్కు ఈ చట్టం కల్పిస్తుందని, పారదర్శకతను మెరుగుపరచడంలో ఇది కీలకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవికుమార్, సలహాదారు బాజ శేఖర్, ఉపాధ్యక్షుడు బండి రాజు, సభ్యులు అశోక్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఖమ్మంలో బీజేపీ చైతన్య సభలకు ముహూర్తం సిద్ధం

- నేడు ఖమ్మంలో పర్యటించనున్న ఈటెల రాజేందర్.
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం అవసరం.
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతవాటిదో నేటి పరిస్థితుల్లో మరింత స్పష్టమవుతోంది అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈనెల 26 వ తేదీన ఖమ్మం పట్టణంలోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో జరగబోయే బీజేపీ చైతన్య సభల నేపథ్యంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.

"1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి శరవేగంగా దెబ్బ కొట్టిన ఘోర చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. లక్షల మంది నాయకులను అకారణంగా జైళ్లకు తరలించారు. మౌలిక హక్కులు నిలిపివేశారు. అబద్ధాలను ప్రచారం చేశారు. అలా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై బీజేపీ చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే రేపు మన ఖమ్మం పట్టణంలో ఒక చారిత్రక సభ జరుగుతోంది," అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ ముఖ్యనేత ఈటెల రాజేందర్ , కేంద్ర మాజీ ఎంపీ ఆజ్మీరా సీతారాం నాయక్ పాల్గొంటున్నట్లు తెలియజేశారు. "ఈటెల బహుళ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ప్రసంగం ఖమ్మం ప్రజలకు ప్రేరణనిచ్చేలా ఉంటుంది. బీజేపీ గెలిచిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థల పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే అంశాలను ఆయన స్పష్టంగా వివరిస్తారు," అని పేర్కొన్నారు. అదే విధంగా, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందనీ, 2.30 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 3.30 గంటలకు పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని వెల్లడించారు. సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లాలోని కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతుల అభివృద్ధికి బ్యాంకులు దోహదపడాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





రైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, బుధవారం వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను సకాలంలో అంద చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజిఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వర్ రావు, ఏజిఎం చందు రావు, మేనేజర్లు నాగలక్ష్మి, రజిత, అలీమ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెయింటింగ్ కాంపిటీషన్

- టౌన్ ఏసీపీ

అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. మత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# టిబి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

టిబి రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ కైకొండాయిగూడెం లో ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2025 నాటికి దేశాన్ని టి.బి. రహితంగా మార్చాలనే లక్ష్యంతో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" ప్రారంభించిందన్నారు. ఈ అభియాన్‌లో భాగంగా ప్రతి టి.బి. బాధితుడిని గుర్తించి, వారికి సరైన వైద్యం, పోషకాహారం, మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రభుత్వం టి.బి. రోగుల కోసం "నిక్షయ్ పోషణ యోజన" పేరిట నెలకు 500 రూపాయల పోషకాహార భత్యాన్ని అందిస్తోందని, అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. "నిక్షయ్ పోర్టల్" ద్వారా టి.బి. రోగుల రిజిస్ట్రేషన్, ఫాలో అప్ నిర్వహించబడుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు. టి.బి. వ్యాధి నివారణకు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేయించుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. టి.బి. బాధితులను వివక్షతో చూడకూడదని, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వాలని, వారు మందులు పూర్తిగా తీసుకునేలా చేయడం అత్యంత అవసరమని అన్నారు. టి.బి. పూర్తిగా నయమయ్యే వ్యాధని, దీనికి సరైన సమయంలో గుర్తింపు, నిరంతర వైద్యం అవసరమని, మనం ప్రతి ఒక్కరం జాగ్రత్తగా ఉండటం ద్వారా టి.బి. వ్యాధిని నివారించగలమని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.


మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్ష ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్, వందనం గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపీడివో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..!



ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వడ్డీరేట్ల తగ్గింపుపై వేచి చూస్తాం : ఫెడ్ చీఫ్ పోవెల్



అధ్యక్షుడు ట్రంప్ ఎంత అరిచి గీపెట్టినా కీలక వడ్డీరేట్లను ఇప్పటికిపుడు తగ్గించే ప్రసక్తే లేదని అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ తేల్చి చెప్పింది. ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో వేచి చూసి మాత్రమే, వడ్డీరేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకుంటామని ఫెడ్ చైర్మన్ జెరోం పోవెల్ స్పష్టం చేశారు. రుణ సేకరణ భారం తగ్గించేందుకు ఫెడ్ వెంటనే వడ్డీరేట్లు తగ్గించాలని ట్రంప్ పదే పదే కోరుతున్న విషయం తెలిసిందే. అయినా గత వారం జరిగిన సమావేశంలో కీలక స్వల్ప కాలిక వడ్డీరేట్లను 4.25 4.5 శాతం వద్దే కొనసాగించాలని ఫెడ్ నిర్ణయించింది. నెలకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల డాటా వాడకం 62 జీబీని తాకవచ్చని అంచనా వేసింది. ఇక 2030 నాటికి దేశంలో 4జీ కస్టమర్లు ప్రస్తుతంతో పోల్చితే సుమారు 60 శాతం పడిపోయి 23 కోట్లకు పరిమితం కావచ్చంటూ ఈ అప్‌డేటెడ్ రిపోర్టులో స్వీడిష్ టెలికం కంపెనీ చెప్పింది. దీనిపై ట్రంప్ మండిపడుతూ పోవెల్‌ను మూర? శిఖామణి, అసమర్థుడు అని నిందించారు.

# విశ్వరథంపై-దారు బ్రహ్మం పూరీ జగన్నాథుని రథ యాత్ర

ఆషాఢ మాసం శుద్ధ విదియ నాడు ఉత్తర భారత దేశంలో జగన్నాథ రథోత్సవాన్ని జరుపుకుంటారు. ఒరిస్సా లోని 'పూరి'లో ఈ పండగను అత్యంత వైభవంగా జరుపు తారు. గర్భాలయంలో రత్నసింహాసనంపై కొలువై ఉన్న జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రాదేవిల మూర్తులను ఆలయ సింహద్వారం గుండా బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించిన మూడు రథాలలో ఉంచి ఊరేగిస్తారు. వీరు ఉన్న ఆలయం నుండి రెండు కిలోమీటర్ల వరకు ఈ రథయాత్ర కన్నుల పండగగా

కొనసాగుతుంది. భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొంటారు. వైష్ణవా లయాల్లో పూరీ జగన్నాథకి విశిష్ట స్థానముంది. మూల విరాట్, ఉత్సవ విగ్రహాలు రెండూ ఒకటిగా వుండే ఏకైక ఆలయం. అంతేకాదు మహావిష్ణువు అవతారాల్లో ఒకటైన కృష్ణుడు ఇక్కడ తన దేవేరులతో కాక, సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో దర్శనమిచ్చే అరుదైన పుణ్యధామం పూరీ జగన్నాథ్ ఆలయం. పన్నెండు రోజులు ఈ ఉత్సవం జరుపుతారు.

జగన్నాథుడు అంటే జగత్తుకంతటికి నాధుడు లేదా నాయకుడు. జగన్నాథుడు తన స్థానమైన పురుషోత్తమపురాన్ని కేంద్రంగా చేసుకొని జగత్తును పాలిస్తున్నాడు. ఒకనాడు అడవి జాతి వారైనా శబరులచే పూజలందుకున్న నీల మాధవుడు విష్ణు స్వరూపుడు. నీల మనులతో ధగధగా మెరిసే సర్వాలంకార భూషితుడైన నేల మాధవుడు తారు రూపంలో జగన్నాధుడిగా ఎప్పుడు, ఎందుకు,ఎలా రూపుదిద్దుకున్నాడో 12వ శతాబ్దం వరకు ఎవ్వరికి తెలియదు. విశ్వవిఖ్యాతమైన పూరీ జగన్నాథ రథయాత్ర భారతీయ సాంస్కృతికి ప్రతీక.

దేశంలోని ఏడు మోక్షదాయక క్షేత్రాల్లో పూరీ ఒకటి సోదరుడు బలభద్రుడితో, సోదరి సుభద్రతో కలిసి జగన్నాథుడు ఇక్కడకొలువయ్యాడు. స్వామి ఎప్పటివాడో, ఎలా వెలిశాడో, చెప్పడానికి కచ్చితమైన,ఆధారాలేవు. మత్స్య, స్కంద, విష్ణు, వామన పురాణాల్లో ఆ క్షేత్ర మహత్యాన్ని వివరించాలంటే,

అత్యంత ప్రాచీనమే అయ్యివుండాలి. తొలుత, ఇంద్రద్యుమ్నుడనే మహారాజు ఆలయాన్ని కట్టించాడని ఐతిహ్యం. చరిత్ర పరంగా చూస్తే ... పన్నెండో శతాబ్దంలో రాజా అనంతవర్మ చోడగంగదేవ్ హయాంలో జగన్నాథస్వామి ఆలయ పునర్నిర్మాణం మొదలైంది. ఆయన మునిమనవడు అనంగభీమ్ దేవ్ ఆ మహత్కార్యాన్ని పూర్తి చేశాడు.

**జగన్నాథుడు గిరిజనుల దేవుడు**

జగన్నాథుడు గిరిజనుల ఇలవేలుపు. సవరల వరాల మూట. నీలమాధవుడనే పేరుతో పూజలందుకునేవాడు. అప్పట్లో స్వామి దట్టమైన అడవిలోని ఓ రహస్య ప్రదేశంలో ఉండేవాడట గిరిజన రాజు విశ్వా వసుడు మూడో కంటికి తెలియకుండా వెళ్లి పూజలు చేసేవాడట. ఆ సంగతి తెలుసుకున్న ఇంద్రద్యుమ్నుడు, రహస్యాన్ని ఛేదించమంటూ విద్యాపతి అనే యువకుడిని నియమిసాడు. అతను విశ్వావసుడి కూతుర్ని ప్రేమించి పెళ్లాడతాడు. మామ వెంట గుడికి వెళ్తానని పట్టుబడతాడు. విశ్వావసు అల్లుడి కళ్లకు గంతలు కట్టి తనతో తీసుకెళ్తాడు. విద్యాపతి తెలివిగా ఆ మార్గంలో ఆవాలు జారవిడుస్తాడు.

మొక్కలై దారిని ఏర్పాటు చేస్తాయి. ఇంకేముంది, ఆలయ రహస్యాన్ని ఇంద్రద్యుమ్నుడికి చేరవేస్తాడు. ఆ రాజు వెళ్లేసరికి విగ్రహాలు మాయమైపోతాయి. దీంతో ఇంద్రద్యుమ్నుడు బాధపడిపోతాడు. స్వామి కటాక్షాన్ని కోరుతూ యజ్ఞయా గాలు చేస్తాడు. ఓరోజు జగన్నాథుడు కలలో కనిపించి ... సముద్రంలోంచి ఓ వేప కర్ర కొట్టుకొస్తుంది. దాంతో విగ్రహాలు చేయించ మని ఆదేశిస్తాడు. రాజు మహదానందంగా వెళ్లి కర్రను తీసుకొస్తాడు. కానీ, విగ్రహ నిర్మాణానికి ఎవరూ ముందుకురారు. దేవశిల్పి విశ్వకర్మ వికలాంగుడి వేషంలో వచ్చి ఆ బాధ్యత తీసుకుంటాడు. కాకపోతే, ఏకాం తంగా విగ్రహాల తయారీలో నిమగ్నం అవు తాననీ... పని పూర్తయి తాను స్వయంగా బయ టికి వచ్చేవరకూ ఎవరూ తన గదిలోకి రాకూ డదనీ షరతు విధిస్తాడు. కానీ, రాణి తొంద రపెట్టడంతో ఇంద్రద్యుమ్నుడు వెళ్లి తలుపులు తెరుస్తాడు. మరునిమిషం శిల్పి మాయమై పోతాడు. ఆ అసంపూర్ణ విగ్రహాల్ని ఏం చేయాలో తోచక... బ్రహ్మను ప్రార్థిస్తాడు రాజు. స్వామి రూపంలోనే పూజలు అందుకుంటా డని బ్రహ్మ ప్రకటిస్తాడు. కాబట్టే, జగన్నాథ స్వామికి అభయహస్తం, వరదహస్తం కనిపించదు.కళ్లు మాత్రం పెద్ద పెద్దగా ఉంటాయి. జగన్నాథస్వామి ఆలయం వేయి ఎకరాల సువిశాల ఆవరణ ఆలయ ప్రాంగణం శంఖాన్ని పోలి ఉండటంతో... శంఖక్షేత్రమనీ పేరొచ్చింది. ఇక్కడ, జగన్నాథుని ప్రసాదానికి ఎంతో విశిష్టత ఉంది. విష్ణుమూర్తి పొద్దున్నే రామేశ్వరంలో స్నాన సంధ్యాదులు ఆచరిస్తా డనీ బదరీక్షేత్రంలో ఫలహారం పుచ్చుకుంటా డనీ, మధ్యాహ్న భోజనానికి పూరీ చేరు కుంటాడనీ, రాత్రి బస ద్వారకలో అనీ ఐతిహ్యం. అందుకే, స్వామివారికి అరవై నాలుగు పిండి వంటలతో నైవేద్యం పెడతారు. రోజూ కొన్ని వేలమంది భక్తులు స్వామి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. అధిక ఆషాడం వచ్చిన సంవత్సరంలో నవకళే బరోత్సవం నిర్వహిస్తారు. అంటే, అప్పటిదాకా ఉన్న మూలవిరాట్టుల్ని ఖననం చేసి, కొత్త మూర్తుల్ని ప్రతిష్ఠిస్తారు. దారువు ఎంపిక నుంచి మూర్తులకు రంగులు అద్దడం దాకా అంతా శాస్త్రోక్తంగా జరుగుతుంది.





మహారథోత్సవం...

రథోత్సవమంటే జగన్నాథ రథోత్సవమే। స్వామి రథం పేరు 'నందిఘోష' పదహారు చక్రాలతో మేరువును తలపిస్తుందా తేరు. రథ రక్షకుడు గరుత్మంతుడు. బలభద్రుడి రథం పేరు 'తాళధ్వజం'. సుభద్రాదేవి రథాన్ని 'పద్మధ్వజం' అని వ్యవహరిస్తారు. రథోత్సవానికి ఓరోజు ముందు ఆలయ సింహద్వారం ముందు వాటిని నిలబెడతారు. ఆషాఢ శుద్ధ విదియ నాడు ప్రాతఃకాల పూజలు పూర్తి చేసి... పూజారులు విగ్రహాల్ని కదిలిస్తారు. ఊరేగింపుగా రథాలున్న చోటికి తీసుకొస్తారు. ఆ సమయానికి పూరీ రాజు పల్లకీలో వచ్చి ... బంగారు చీపురుతో రథం లోపలి భాగాన్ని శుభ్రం చేస్తాడు. జగన్నా థుడూ బలభద్రుడూ సుభద్రాదేవి... రథారూఢులైన తర్వాత 'జై జగన్నాథ' నినాదాలు మిన్నంటుతాయి. రథయాత్ర ప్రారంభం అవుతుంది. అదో ఆనందం! అదో పారవశ్యం! పూరీ వైకుంఠపురిని తలపిస్తుంది. ఎటు చూసినా దేవదేవుని నామ స్మరణమే! సర్వం జగన్నాథమే! రథాలు మూడు కిలో మీటర్ల దూరంలోని గుండీచాదేవి ఆలయానికి చేరడానికి పన్నెండు గంటల సమయం పడుతుంది. పది రోజుల తర్వాత మళ్లీ స్వామి స్వస్థానానికి చేరు కుంటాడు. భక్తజనానికి నిత్య దర్శనం ఇస్తాడు.

జగన్నాథుడి రథయాత్ర ఆషాడ శుద్ధ విదియనాడు ప్రారంభమవు తుంది. కానీ ఈ యాత్ర, ఆ రథాల నిర్మాణం వెనుక పెద్ద కార్యక్రమమే ఉంటుంది. జ్యేష్ఠమాసంలో వచ్చే పౌర్ణమి నాడు స్నానయాత్ర పేరుతో ప్రత్యేక ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆ రోజున 108 బిందెల ద్వారా దేవతామూర్తుల్ని అభిషే కిస్తారు. ఆ తరువాత స్వామికి జ్వరం వచ్చిందని ప్రకటించి... విశ్రాంతి పేరుతో రహస్య మందిరానికి తరలిస్తారు. ఆ రహస్య మందిరం నుంచి బయటకు వచ్చిన రోజే రథయాత్ర మొదలవుతుంది. జగన్నాథుడి రథయాత్రలో స్వామే స్వయంగా గర్భగుడి దాటి బయటకు వచ్చి భక్తులను అనుగ్రహి స్తాడు. అలా వచ్చే స్వామి, సుభద్ర, బలభద్రులకోసం మూడు రథాలను తయారు చేస్తారు. జగన్నాథుడి రథాన్ని 'నందిఘోష' అంటారు. ఈ రథానికి 16 చక్రాలు ఉంటాయి. రథయాత్రకు సరిగ్గా అరవైరోజుల ముందు అంటే.... వైశాఖ బహుళ విదియ నాడు అప్పటికే గుర్తించిన వృక్షాల దగ్గరకు బ్రాహ్మణులు చేరుకుని తగిన శాంతులు నిర్వహించి వాటిని 1072 ముక్కలు చేసి పూరీకి తరలిస్తారు. ఒక ప్రధాన పూజారీ, తొమ్మిది మంది ముఖ్య శిల్పులూ, వారి ఆధ్వర్యంలో పనిచేసే 125 మంది పనివారు మూడు బృందాలుగా విడిపోయి... అక్షయ తృతీయ నాడు రథాల నిర్మాణాన్ని ప్రారంభి స్తారు. అలా తయారయ్యే రథాలను అధిరోహించిన దేవతామూర్తులను మూడుకిలోమీ టర్ల దూరంలో ఉండే గుండీచా ఆలయం వరకూ ఊరేగిస్తారు. పూరీ ఆలయాన్ని నిర్మించిన ఇంద్రద్యుమ్న మహారాజు భార్యే గుండీచా. ఆమె కూడా జగన్నాథుడూ, సుభద్ర, బలభద్రుడికోసం ప్రధాన ఆలయానికి దగ్గరగా ఒక మందిరాన్ని నిర్మించడం వల్లే స్వామి అక్కడా ఆతిథ్యం స్వీకరించేందుకు వెళ్తాడని అంటారు. మళ్లీ దశమినాడు తిరుగు ప్రయాణం కావడంతో ఈ యాత్ర ముగుస్తుంది.

పూరీ జగన్నాథ క్షేత్రంలోని ప్రధాన ఆలయ గోపురం ఎత్తు నలభై అయిదు అంతస్తుల భవను అంత ఉంటే దాని పైన రెపరెపలా డుతూ కనిపించే జెండాను ప్రతి రోజూ మార్చడం ఇక్కడ కొన్ని వందల సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయం. రోజూ ఓ పూజారి ఏ సాయం లేకుండానే అంత ఎత్తున ఉండే గోపురంపైకి ఎక్కి ఆ జెండాను మారుస్తాడట. ఆలయం నిర్మించిన పుడు ఈ సంప్రదాయం మొదలైందట. ఒక వేళ ఎప్పుడైనా జెండాను మార్చకపోతే గనుక ఆలయాన్ని 18 సంవత్సరాల పాటు మూసేయాలనేది ఓ నియమం. ఆ జెండా కూడా వీచే గాలికి వ్యతిరేక దిశలో రెపరెప లాడుతూ కనిపించడం విశేషం.

**నీడ పడదు - పక్షులూ తిరగవు...**

ఎండ ఉన్నప్పుడు నీడ పడటం సర్వసాధా రణం. కానీ ఇక్కడ మాత్రం రోజులో ఏ సమయంలో చూసినా ఆలయం నీడ అస్సలు కనిపించదు. అలాగే ఇక్కడి ప్రధాన గోపురం పైన కానీ దాని చుట్టూ కానీ పక్షులు తిరగవు. ఇక్కడి ప్రధాన ఆలయ గోపురంపైన ఉండే సుదర్శన చక్రం పూరీ పట్టణమంతా కనిపి స్తుందనీ ఎక్కడి నుంచి చూసినా అది భక్తు లకు అభిముఖంగానే ఉంటుందనీ అంటారు.

ఆలయంలోకి వెళ్లిన భక్తులకు జగన్నాథుడు తన తోబుట్టువులైన సుభద్ర, బలభద్రుడితో కలిసి దర్శనమిస్తాడు. ఈ విగ్రహాలను ప్రతి ఎనిమిది, పదకొండు, పందొమ్మిది సంవత్సరా ల కాలవ్యవధిలో నవకళేబర ఉత్సవం పేరుతో తీసేసి... కోయిలీ వైకుంఠం అనే చోట ఖననం చేసి మళ్లీ కొత్తవాటిని ప్రతిష్ఠిస్తారు. ఆ ప్రక్రియ కూడా రహస్యంగానే సాగుతుంది. ఆషాఢ బహుళ చతుర్దశినాడు అర్ధరాత్రి దాటాక ప్రధానార్చకులు కొత్త విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేస్తారు. అంటే.. పాత విగ్ర హాల లోపలి భాగంలో ఉండే ఒక రహస్య వస్తు విశేషాన్ని కొత్త విగ్రహాల్లోకి మారు స్తారు. దాన్నే బ్రహ్మపదార్థంగా పిలుస్తారు. ఒక సేవాయత్ కళ్లకు గంతలు కట్టుకుని చేతులకు పవిత్ర వస్త్రాలు చుట్టుకుని ఆ పదా ర్థాన్ని కొత్త విగ్రహాల్లోకి మారుస్తాడు. ఇప్పటి దాకా అదేంటో చూసినవాళ్లు లేరు. ఆఖరిసారి నవకళేబర ఉత్సవం 2015లో జరిగింది.

మనదేశంలోని ఆలయాల్లో ఉన్న అతిపెద్ద వంటిళ్లలో పూరీలోని రోసఘర కూడా ఒకటి. ఇక్కడ ప్రతి రోజూ చేసే ప్రసాదాల్లో ఒక్కటీ వృథా పోవడం కానీ, తక్కువ కావడం కానీ ఇప్పటివరకూ జరగలేదట. 32 గదులూ, 250 పొయ్యిలూ ఉండే ఈ కిచెన్లో ప్రసాదం వండేందుకు ప్రతిరోజూ కొత్త కుండల్నే ఉప యోగిస్తారు. ఇక, ఈ ప్రసాదాల తయారీలో వెయ్యికి పైగా వంటవాళ్లు నిమగ్నమైనా వాళ్లం దరినీ లక్ష్మీదేవి పర్యవేక్షిస్తుందట. ఆలయంలో రోజువారీ నైవేద్యాలతోపాటు అదనంగా ఛప్పన్భోగ్ పేరుతో 56 రకాల ప్రసాదాలను స్వామివారికి నివేదిస్తారు. తరువాత వాటన్నింటినీ ఆలయానికి దగ్గరగా ఉండే ఆనందబజార్లో ఉంచుతారు. అక్కడినుంచి భక్తులు ప్రసాదాన్ని కొనుక్కోవచ్చు. ప్రతి రోజూ సుమారు పది వేలమంది కోసం చేసే ఈ ప్రసాదాలన్నీ కాస్త కూడా తేడా రాకుండా ఎప్పుడూ ఒకే రుచిలో ఉంటాయట.

"భుజే నవ్యే వేణుం శిరసి శిఖిపింఛం కటితటే దుకూలం నేత్రాంతే సహరి కటాక్షం విదధతే సదా శ్రీమత్ బృందావన వసతి లీలాపరిచయః జగన్నాథ స్వామీ నయనపథగామీ భవతు మే"

శ్రీ జగన్నాథుడు శ్రీకృష్ణరూపంలో ఉన్నప్పుడు కుడిచేతిలో వేణువుని పట్టుకునివుంటాడు.

తలపై నెమలిపింఛం ఉంటుంది. నడుముపై పీతాంబరం ఉంటుంది. కళ్ళకోసలలో తోటిమిత్రుల పై ఆయన దయావీక్షణం ప్రసరిస్తూవుంటుంది. ఎల్లప్పుడూ బృందావనం ప్రాంతంలోనే నివసించడానికి కృష్ణుడు ఉత్సాహపడుతుంటాడు. ఆ కృష్ణరూపుడైన శ్రీ జగన్నాథస్వామికి నమస్కారము.




" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 : హయత్ నగర్ : హైదరాబాద్


# గిరిజన హాస్టల్‌ను గిరిజన ఆశ్రమ పాఠశాలగా మార్పు

- గురుకుల పాఠశాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా
- ల్యాండ్ లేవలింగ్, ప్రహరీ గోడ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది
- త్వరలోనే ప్రతిపాదనలు పంపించి మంజూరు చేయిస్తా
- ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- కార్పొరేట్ విద్యా సంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలి
- గిరిజన హాస్టల్ ను ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేయనున్న ప్రభుత్వం



స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:

స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని గిరిజన హాస్టల్‌ను గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేయనున్నట్లు స్థానిక శాసన సభ్యుడు కడియం శ్రీహరి ప్రకటించారు. గురుకుల పాఠశాల స్థాయిలో ఈ హాస్టల్‌ను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు త్వరలో పంపిస్తామని తెలిపారు.

గిరిజన హాస్టల్ డార్మిటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ భవనం పూర్తిగా నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన వెంటనే రూ.63.50 లక్షల నిధులు మంజూరు చేయించి మరమ్మత్తులు పూర్తి చేయించామని చెప్పారు. ప్రహరీ గోడ నిర్మాణం, ల్యాండ్ లెవలింగ్ తదితర పనుల కోసం త్వరలోనే ప్రతిపాదనలు పంపించి మంజూరుకు కృషి చేస్తామని అన్నారు.

నియోజకవర్గంలో గురుకుల, మాడల్, కస్తూరిబా, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్స్ ఖర్చులను పెంచినది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే సాధ్యమైందని గుర్తు చేశారు.

ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలన్నదే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఆర్డీవో, డిటిడివో, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంఈవో, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# దేశీయ పోర్టుల్లోనే లక్ష టన్నుల బాస్మతి నిల్వలు

ఇజ్రాయెల్ఇరాన్ సంఘర్షణ.. భారతీయ బాస్మతి బియ్యం ఎగుమతులకు బ్రేక్ వేసింది. దేశీయ రైస్ ఎగుమతుల్లో ఇరాన్ వాటానే 1820 శాతంగా ఉంటున్నది. ఈ క్రమంలో ఆ దేశంలో నెలకొన్న పరిస్థితులు ఇక్కడి నుంచి అక్కడకు వెళ్లే బియ్యం సరఫరాకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయిప్పుడు. సౌదీ అరేబియా తర్వాత ఇరాన్‌కే భారత్ నుంచి ఎక్కువగా బాస్మతి ఎగుమతి. దేశీయ బియ్యం ఎగుమతుల్లో ఇరాన్‌దే 1820 శాతం వాటా. గత 2024 25లో ఇరాన్‌కు సుమారు 10 లక్షల టన్నుల బియ్యం మిడిల్ ఈస్ట్ దేశాలతోపాటు పశ్చిమాసియా దేశాలకు ఎగుమతైన బియ్యం 60 లక్షల టన్నులు. ఇరాక్, యూఏఈ, అమెరికా దేశాల్లోనూ మన బాస్మతి బియ్యానికి భారీగా గిరాకీ.

ఈ క్రమంలో ఆ దేశంలో నెలకొన్న పరిస్థితులు ఇక్కడి నుంచి అక్కడకు వెళ్లే బియ్యం సరఫరాకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయిప్పుడు. దీంతో దేశంలోని వివిధ పోర్టుల్లోనే దాదాపు లక్ష టన్నుల బాస్మతి బియ్యం నిల్వలు ఆగిపోయాయని సోమవారం అఖిల భారత బియ్యం ఎగుమతిదారుల సంఘం తెలియజేసింది.

తగ్గుతున్న ధరలు : ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల నడుమ మార్కెట్‌లో బియ్యం ధరలు క్రమేణా క్షీణిస్తున్నట్టు అఖిల భారత బియ్యం ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు సతీశ్ గోయల్ అన్నారు. ఇప్పటికే కిలో రూ.45 తగ్గినట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీతో పనిచేస్తూ పరిస్థితుల్ని తెలుసుకుంటున్నామని తెలిపారు. ఇక ఈ సంక్షోభంపై చర్చించేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్‌గోయల్‌తో ఈ నెల 30న సమావేశం కానున్నామన్నారు.



చెల్లింపుల్లో ఆలస్యం : ఇరాన్‌కు భారత్ నుంచి ఎగుమతి అవుతున్న బాస్మతి బియ్యంలో 3035 శాతం హర్యానాలో పండిరచినవే. ముఖ్యంగా కర్నల్, కైథల్, సోనిపట్ బియ్యానికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉన్నది. దీంతో ఆగిన బియ్యం ఎగుమతులతో అక్కడి ఎగుమతిదారులకు చెల్లింపులు ఆలస్యమవుతున్నాయి. ఇప్పటికే ఇరాన్‌కు ఎగుమతి అయిన దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించి రూ.1,5002,000 కోట్ల చెల్లింపులు ఈ ఉద్రిక్తతల వల్ల ఆగిపోయినట్టు హర్యానా బియ్యం ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు సుశీల్ జైన్ తెలియజేశారు. వాణిజ్యంపై ఇజ్రాయెల్ఇరాన్ ఉద్రిక్తతలు ప్రభావం చూపుతున్నాయి. ఏటా దేశీయ బాస్మతి బియ్యం ఎగుమతుల్లో మూడిరటా ఒక వంతు హర్యానా రాష్ట్రం నుంచే జరుగుతున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



## పానీపూరి వాటర్ బాగున్నాయని తాగేస్తున్నారా..

సీజన్‌తో సంబంధం లేకుండా తినే ఫాస్ట్ ఫుడ్ ఏదైనా ఉందంటే అది పానీపూరీ. ఇదొక ఫాస్ట్ ఫుడ్. ఎండాకాలంలో సాయంత్రం కూడా స్ట్రీట్ ఫుడ్ సెంటర్ల వైపు చూస్తే పానీపూరీ బండ్ల క్యూ కనిపిస్తుంది.నలుగురైదుగురు వ్యక్తులు గోల్ గప్పాల కోసం ప్లేట్లు పట్టుకుని.. ఇలా ప్లేటులో పానీపూరీ పెడితే ఇలా మింగుతారు. హైదరాబాద్, ముంబై, బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో పానీపూరీ ప్రియులు ఎక్కువగా కనిపిస్తారు. ఒక ప్రదేశం దగ్గర రుచి బాగున్నప్పుడు, ఎంత దూరం వెళ్లి అయినా తింటారు.పానీపూరీ తిన్న తర్వాత చాలా మంది ఆ నీళ్లు తాగుతుంటారు. ఆ నీళ్లు ఆరోగ్యానికి మంచిది కాదని పరిశోదనలు చేసి షాకింగ్ నిజాలు భయటపెట్టారు. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆ నీరు ముదురు రంగులో కూడా లైట్ రంగులో ఉంటే యాసిడ్ కలిపినట్లేనట. పేపర్ కప్పుకు బదులు స్టీల్ బౌల్ లేదా గ్లాసులో నీళ్లు పోస్తే అంచుల చుట్టూ మరకలు ఏర్పడతాయి. మీరు కనుగొనలేకపోతే, మీరు పరిశీలన ద్వారా కనుగొనవచ్చు.అవి తాగిన తర్వాత, గొంతునొప్పి, చికాకు లేదా కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే, పానీపూరీ నీటిలో యాసిడ్ కలిపినట్లేఅని నిపుణులు అంటున్నారు. పానీపూరీని తీసుకున్న తర్వాత మీకు వాంతులు లేదా వికారం అనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించవచ్చు. అందుకే పిల్లలను పానీపూరీ వంటి వాటికి దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ ఆకులు తిన్నారంటే డయాబెటిస్ పరార్..



మన చుట్టూ ఎన్నో రకాల చెట్లు, మొక్కలు ఉంటాయి. ఈ చెట్లు, మొక్కల ఆకులు, పువ్వులు, పండ్లు ఆహారంతో సహా అనేక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. చాలా వరకు ఆకులను జంతువులకు మేతగా వేస్తుంటారు. అనేక ఔషధ గుణాలు కలిగిన కొన్ని ఆకులు అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగపడతాయి. వాటిని సరిగ్గా ఎలా ఉపయోగించాలో కాస్త తెలుసుకుంటే చాలు. మరి ఆ ఆకులు ఏవో, ఎలా వాడాలో తెలుసుకుందాం. బే ఆకు: ఈ ఆకు ఆహార రుచిని పెంచుతుంది. అంతే కాదు గుండెని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపు నొప్పిని తగ్గించి, మలబద్ధకాన్ని తొలగిస్తుంది. అలాగే డయేరియా నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహానికి కూడా ఈ ఆకులు ప్రయోజనకరంగా ఉంటాయి. కరివేపాకు..: ఈ ఆకు ఆహారానికి మంచి సువాసన ఇవ్వడమే కాకుండా, గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండే ఈ ఆకు రక్తహీనతను తొలగిస్తుంది. అలాగే హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే ఈ ఆకులను తీసుకోవడం చాలా ముఖ్యం.కొత్తిమీర ఆకులు..: కొత్తిమీర వంట రుచిని, వాసనను మెరుగుపరచడమే కాకుండా విటమిన్లు A, జ, జు లను కూడా అందిస్తుంది. కొత్తిమీర తినడం వలన కంటి చూపును మెరుగుపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రక్త కణాలను ప్రభావవంతంగా చేస్తుంది. అలాగే రక్తాన్ని పెంచడానికి దోహదపడుతుంది. మెంతి ఆకులు..:ాలామంది మెంతి ఆకు కూరను తినేందుకు ఇష్టపడరు. కానీ ఇది గుండెపోటుకు కారణమయ్యే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మధుమేహాన్ని తగ్గిస్తుంది. అలాగే ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. అంతే కాదు రక్తం గడ్డకట్టడాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

## ఒక్క మామిడి చెట్టుకు 5 ఏసీలు..!

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. వేసవికాలం కావడంతో భానుడు భగ్గుమంటున్నాడు. దీంతో వేడిని తట్టుకునేందుకు చాలామంది ఏసీ గదుల్లో కాలం గడుపుతున్నారు. అయితే ఏసీలో ఎక్కువసేపు ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువసేపు ఏసీలో ఉంటే కాళ్ళు నొప్పులు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు వస్తాయి.అలానే శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వాళ్ళు ఏసీల్లో ఉండడం చాలా ప్రమాదకరం. అందుకే ఏసీల కంటే ఎక్కవ చల్లధనాన్ని అందిచే మామిడి చెట్టును ఈ ప్రకృతి మనకి అందించింది. ఐదు ఏసీలు 1000 గంటల సమయం పాటు అందించే చల్లధనాన్ని ఒక్క మామిడి చెట్టు అందించగలదని పలు అధ్యయనాల్లో వెల్లడైందని నిపుణులు తెలుపుతున్నారు. 50 సంవత్సరాలు వయసు కలిగిన మామిడి చెట్టు తన జీవితకాలంలో 81 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పీల్చుకుంటుందని.. అలానే 271 టన్నుల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందని నిపుణులు పేర్కొన్నారు. కనుక క్లోరో ఫ్లోరో కార్బన్లను విడుదల చేసి పర్యావరణాన్ని నాశనం చేసే ఏసీల వాడకాన్ని తగ్గించమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలానే ఒక మామిడి చెట్టును పెంచి ఆరోగ్యకరమైన చల్లధనాన్ని ఆస్వాదించమని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.





## ఆస్తమాకు శాశ్వత చికిత్స ఉందా ?

ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్యగా మిగిలిపోయింది. భారతదేశంలో కూడా ప్రతి సంవత్సరం ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. దీన్ని సకాలంలో నియంత్రించకపోతే, అది మరణానికి కూడా కారణం కావచ్చు. చాలా సందర్భాలలో, ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించలేరు. ఇది సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా భావించి ప్రజలు దీనిని విస్మరిస్తారు. దీంతో ఈ వ్యాధి నానాటికీ పెరుగుతోంది. సమస్య తీవ్రరూపం దాల్చినప్పుడు రోగులు వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకుంటారు. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఆస్తమా అనేది శాశ్వత చికిత్స కాదు. ఈ వ్యాధిని మాత్రమే నియంత్రించవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత, అది ఎప్పటికీ తగ్గదు. ఆస్తమా అంటే ఏమిటి, అది ఎందుకు వస్తుంది, దానికి శాశ్వత నివారణ ఎందుకు లేదు ? ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి అని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో శ్వాసనాళం వాపు మొదలై తగ్గిపోతుంది. దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శ్వాసనాళంలో శ్లేష్మం రావడం ప్రారంభమవుతుంది. ఈ సమస్య కొనసాగితే ప్రాణాంతకం కూడా కావచ్చు. ఆస్తమా ఏ వయసులోనైనా వస్తుంది. కానీ పిల్లలు, వృద్ధులు ఈ వ్యాధిబారిన పడే అతిపెద్ద బాధితులు. దేశంలో ఆస్తమా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యం ఈ వ్యాధి కేసులు పెరగడానికి ప్రధాన కారణం. ఈ వ్యాధి కాలుష్యం, అధిక ధూమపానం, ఏదైనా రకమైన శ్వాసకోశ సంక్రమణకు గురికావడం వల్ల సంభవిస్తుంది. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఈ వ్యాధి వస్తుంది. అంటే మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు ఈ వ్యాధితో బాధపడినట్లయితే, మీరు కూడా దానితో బాధపడే అవకాశం ఉంది. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది జన్యు, పర్యావరణ కారణాల వల్ల సంభవిస్తుంది. ఆస్తమాను పూర్తిగా తొలగించగల వైద్య చికిత్స లేదు. ఒక వ్యక్తిలో ఆస్తమా దాడులు అతని రోగనిరోధక వ్యవస్థ కారణంగా కూడా సంభవిస్తాయి. ఈ రకమైన సమస్యకు శాశ్వత చికిత్స కష్టం అవుతుంది. అందుకే ఆస్తమాకు మందు లేదు. అయితే ఇది ఆందోళన చెందాల్సిన విషయం కాదు. మంచి జీవనశైలి, మెరుగైన ఆహారపు అలవాట్లు, ఇన్‌హేలర్‌ను ఉపయోగించడం ద్వారా ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. ఆస్తమాకు శాశ్వత నివారణ లేదని, అయితే దాని మందుల కోర్సును పూర్తి చేయడం అవసరమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి వస్తే మందులను మధ్యలో వదలకూడదు. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఆస్తమాను నియంత్రించడానికి మందులు తీసుకుంటారు. కానీ కొంచెం ఉపశమనం పొందిన తర్వాత చికిత్సను వదిలివేస్తారు. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు కాబట్టి. అటువంటి పరిస్థితిలో ఆస్తమా మళ్ళీ దాడి చేస్తుంది. ఈ వ్యాధిని నియంత్రించడానికి ప్రజలు ఔషధాల కోర్సును మధ్యలోనే వదిలివేయకూడదని సూచించారు. ఈ వ్యాధి నివారణ కూడా ముఖ్యం. దీని కోసం మీరు మీ చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి, దుమ్ము, మట్టి, పొగ నుండి రక్షణ చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా వ్యాయామాలు చేయండి. అధిక నూనెను తీసుకోవడం మానుకోండి, ధూమపానం చేయవద్దు, మురికి ప్రదేశాలలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించండి.

## ఈ పండ్లతో కొవ్వు కరగడం ఖాయం..

అధిక కొలెస్ట్రాల్ సైలెంట్ కిల్లర్ లాంటిది. ఇది మెల్లగా మనిషి ప్రాణాన్ని తీసేస్తుంది. అయితే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే కచ్చితంగా మందులు వాడాలి. వీటితోపాటు అధిక కొవ్వు ఉన్న పదార్థాలు మరియు క్యాలరీలకు సంబంధించిన ఆహారం తీసుకోకూడదు. అలాంటివారు పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం మరియు ఆహారంలో ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అయితే ఈ వేసవిలో ధాన్యాలు తినడంతో పాటు కొన్ని పండ్లను కూడా ఆహారంలో తీసుకుంటే శరీరంలో అధిక కొవ్వు కొద్ది రోజుల్లోనే కరిగిపోతుందట. మరి అవేంటో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. వేసవికాలంలో ఎక్కువగా లభించే పండ్లలో మామిడిపండు ఒకటి. ఈ మామిడి పండును తినడం వలన శరీరంలో ఉన్న అధిక కొలెస్ట్రాలను తగ్గించుకోవచ్చు. అయితే మామిడి పండులో చాలా ఉపయోగకరమైన విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ వంటివి ఇందులో అధికంగా ఉంటాయి. వీటి ద్వారా శరీరంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. అలాగే మామిడిపండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వలన ఇది జీర్ణ ఆరోగ్యాన్ని చక్కగా మెరుగుపరుస్తుంది. వేసవి కాలంలో అరటిపండును ప్రతిరోజు తినడం వలన రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. అలాగే అరటి పండ్లు , యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటివల్ల గుండె జబ్బులు వంటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

పండిన బొప్పాయిలో పపైన్ అనే సమేళనం ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా జీర్ణ సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. వాటితోపాటు శరీరంలో అధిక కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. అలాగే పండిన బొప్పాయిలో ఫైబర్ విటమిన్లు మరియు మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.దీని ద్వారా ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్షలో ప్యూనికాలాజిన్ మరియు పాలి ఫైనల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. వీటి ద్వారా ఎల్.డి.ఎల్ అనే కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఎండు ద్రాక్ష గుండెజబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.కొలెస్ట్రాలను తగ్గించడంలో ఉత్తమమైన పండు అంటే ఆపిల్ అని చెప్పాలి .అయితే ఈ ఆపిల్ పండులో కరిగే ఫైబర్ , ఫెక్టిన్ ఉంటుంది. ఇక ఇది ఎల్డిఎల్ అనే కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడం కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వీటితోపాటు దీనిలో ఆంటీ ఆక్సిడెంట్లు ఉండడం వలన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. వేసవికాలంలో ద్రాక్షను ఎక్కువగా తీసుకోవడం వలన ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే అధిక కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. అలాగే శరీరంలోని వాపులను కూడా ఇది తగ్గిస్తుంది.




## ఆకులు కాదు ఇవి బ్రహ్మాస్త్రాలు..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ తరుణంలో మనం మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, మనం రోజుని ఆరోగ్యకరమైన రీతిలో ప్రారంభించాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయాన్నే కరివేపాకును నమలడం మంచి పద్ధతి.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి దక్షిణ భారత వంటకంలో కరివేపాకు ఉండాల్సిందే.. కూర అయినా పప్పు, పచ్చడి ఇలా అన్నింటిని కరివేపాకు సహాయంతో తయారుచేస్తారు.. ఇది చాలా రుచిగా ఉంటుంది. ఇంకా వంట రుచిని మరింత పెంచుతుంది. అయితే, కరివేపాకులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అందుకే.. ప్రతిరోజూ ఉదయం పరగడుపున తాజా కరివేపాకులను నమిలి తింటే.. వారి ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని.. ఇది శరీరానికి చాలా మంచిదని చెబుతున్నారు. కరివేపాకు ఆకులు నాలుగు ఉదయాన్నే తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది: కరివేపాకును ఖాళీ కడుపుతో నమలడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఉదయం పూట ఏమీ తినకుండా తిన్నప్పుడు జీర్ణ ఎంజైమ్‌లు ఉత్తేజితమై ప్రేగు కదలికలను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం నుంచి



ఉపశమనం పొందడంలో మీకు సహాయపడుతుంది. మార్నింగ్ సిక్నెస్ నుంచి ఉపశమనం: ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా మంది బలహీనత, తల తిరగడం, వాంతులు, వికారం లాంటి సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి లక్షణాలతో బాధపడుతున్న వారు.. కొన్ని కరివేపాకు ఆకులను నమిలితే, వారి జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతేకాకుండా.. ఇలా చేస్తే రిఫ్రెష్ గా ఉండటంతోపాటు మార్నింగ్ సిక్నెస్ నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు.. బరువు తగ్గుతారు: ఊబకాయంతో బాధపడుతున్న వారు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత కరివేపాకును నమలాలి. ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనివల్ల శరీర నిర్విషీకరణ బాగా జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గించవచ్చు. మీరు కూడా బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడుతుంటే.. పొట్ట కొవ్వును ఎలాగైనా తగ్గించుకోవాలనుకుంటే, కరివేపాకు మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జుట్టుకు మంచిది: కరివేపాకు జుట్టు రాలడాన్ని నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. ఉదయం పూట ముందుగా ఒక గ్లాసు నీరు తాగాలి. కొన్ని నిమిషాల తర్వాత, మీరు కొన్ని తాజా కరివేపాకులను నమలవచ్చు. ఆకులను సరిగ్గా నమలి తినండి.. అల్పాహారం తీసుకునే 30 నిమిషాల ముందు తింటే చాలా మంచిది..



# మారనున్న రజనీకాంత్ కూలీ టైటిల్

సూపర్ స్టార్ రజనీకాంత్ తాజా చిత్రం కూలీ. ఇది తలైవా 171వ సినిమాగా రూపొందుతుంది. లోకేష్ కనకరాజ్, రజనీకాంత్ కాంబోలో తొలిసారి రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా విడుదలకు ఇంకా 50 రోజులే ఉండడంతో సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌లు వరుసగా రిలీజ్ చేస్తున్నారు చిత్ర బృందం.నాగార్జున అక్కినేని, ఉపేంద్ర, సౌబిర్ షబీన్, శ్రుతి హాసన్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుంది. అయితే లోకేష్ కనకరాజ్ ఇప్పటికే దర్శకుడుగా ఓ పెద్ద బ్రాండ్ క్రియేట్ చేసుకున్నాడు. వరుస హిట్‌స్‌తో దూసుకుపోతున్న లోకేష్ ఇప్పుడు రజనీకాంత్ సినిమాతో ఎంత పెద్ద హిట్ కొడతాడో అని అందరు ముచ్చటించుకుంటున్నారు. అయితే ఈ చిత్రానికి టైటిల్ చాలా పెద్ద ప్లస్ .కూలీ సినిమా తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా విడుదల కానుంది. అన్ని భాషల్లోనూ కూలీ పేరుతోనే సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. కాని ఒక్క భాషలో మాత్రం ఇప్పుడు సినిమా టైటిల్ మార్చబోతున్నారు. హిందీలో కూలీ అని కాకుండా 'మజాదూర్' అనే టైటిల్ ఫిక్స్ చేసి ఇదే టైటిల్ తో విడుదల చేస్తున్నట్టుగా తమిళ సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దీనికి ఇప్పుడు కొంచెం మిక్స్డ్ రెస్పాన్స్ వస్తుంది. హిందీలో కూడా కూలీ అని పెడితేనే బాగుండేది కాని హిందీలో అమితాబ్ బచ్చన్ నటించిన కూలీ అనే క్లాసిక్ హిట్ సినిమా ఉండనే ఉంది. ఇంకా 2020లో వరుణ్ ధావన్ నటించిన కూలీ నెంబర్ 1 అనే సినిమా కూడా విడుదలైంది. ఇలా ఒకే పేరుతో రెండు సినిమాలు వచ్చేసాయి కాబట్టి రజినీ నటించిన కూలీ సినిమా హిందీలో మజదూర్ పేరుతో విడుదలవుతుందని ప్రకటించారు. 250 కోట్ల బడ్జెట్‌తో భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఈ ఏడాది కోలీవుడ్‌లో 1000 కోట్లు వసూలు చేసుందన్న నమ్మకంతో ఉన్నారు.

# కన్నప్ప పౌరాణికం కాదు..




మన చరిత్ర ''కన్నప్ప' గురించి ఎంతో రీసెర్చ్ చేశాను. కన్నప్ప కథతో ఇంత వరకు వచ్చిన సినిమాలన్నీ చూశాను. అన్నింటినీ గమనించాను. అప్పుడు నా కర్థమైన విషయం ఏంటంటే.. కన్నప్ప కథ మైథాలజీ కాదు. ఇది మన హిస్టరీ.' అని దర్శకుడు ముఖేష్‌కుమార్ సింగ్ అన్నారు. ఆయన దర్శకత్వంలో మంచు విష్ణు కథానాయకుడిగా రూపొందిన భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప' ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా ముఖేష్‌కుమార్‌సింగ్ విలేకరులతో ముచ్చటించారు. ' సూపర్‌స్టార్లయిన మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్‌లతో పనిచేయడం మరిపోలేని అనుభవం. ఇక విష్ణు కన్నప్ప పాత్రకు వందశాతం న్యాయం చేశారు' అని తెలిపారు ముఖేష్‌కుమార్ సింగ్. రెండో శతాబ్దపు వాతావరణం తెరపైకి తేవడానికి ఆర్ట్ డైరెక్టర్‌తో కలిసి ఎంతో రీసెర్చ్ చేశామని, ఎన్నో మ్యూజియంలను సందర్శించామని, వెపన్స్, కాస్ట్యూమ్స్ మీద పరిశోధనలు జరిపామని, పొల్యూషన్ లేని నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేందుకే సినిమాను న్యూజిలాండ్‌లో తీశామని ఆయన అన్నారు. ఇందులో ప్రాధాన్యత లేని పాత్ర ఉండదని, ముఖ్యంగా ప్రభాస్‌పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని, రీసెంట్‌గా శ్రీకాళహస్తి దేవాలయ అర్చకులకు ఈ సినిమాను చూపించామని, వారు మెచ్చుకోవడమే కాక, సెకండ్ పార్ట్ ఎప్పుడు వస్తుంది? అనడిగారని ముఖేష్‌కుమార్ చెప్పారు.



## తిరుమలలో శ్రీవారి సేవలో 'జన నాయగన్' నిర్మాత

కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మాతల్లో ఒకరైన ఎన్.కె.లోహిత్ శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం విఐపి బ్రేక్ సమయంలో స్వామివారి సన్నిధిలో విశేష పూజలు జరిపారు. భక్తిశ్రద్ధలతో తన మొక్కులు చెల్లించుకుని, శ్రీవారి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు లోహిత్‌ను పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు లోహిత్ సన్నిహితులు కూడా పాల్గొన్నారు. స్వామివారి దర్శనం తనకు అపార ఆధ్యాత్మిక శాంతిని, ఆనందాన్ని కలిగించిందని లోహిత్ తెలిపారు. తన రాబోయే చిత్ర ప్రాజెక్టుల విజయం కోసం స్వామి ఆశీస్సులు కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తన సినీ ప్రస్థానంలో శ్రీవారి కృపతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం లోహిత్ దళపతి విజయ్ ఆఖరి సినిమా 'జన నాయగన్' సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో ఎన్నో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# యాక్టింగ్ చేస్తూనే డాక్టర్ చదువు

షార్ట్‌టైమ్‌లోనే స్టార్‌డమ్‌ను అందుకున్న నటి శ్రీలీల. గుంటూరు కారం సినిమాతో మాస్ ఫాలోయింగ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రయాణం చాలా ప్రత్యేకమైంది. తండ్రి తనను స్వీకరించకపోవడం నుంచి ఇద్దరు దివ్యాంగ పిల్లలను దత్తత తీసుకోవడం వరకూ ఆమె జీవితం ఆశ్చర్యకర ఘటనలతో నిండిపోయింది. డాక్టర్ కావడమే కాకుండా, ఇప్పుడు ఆమె టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ భారీ అవకాశాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదుగుతోంది. అలా మొదలైన సినీ ప్రయాణం 2019లో కన్నడ చిత్రం కిస్ ద్వారా హీరోయిన్‌గా శ్రీలీల రంగప్రవేశం చేశారు. ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర హిట్ కావడంతో ఆమెకు టాలీవుడ్ అవకాశాలు వచ్చాయి. రామ్‌తో స్కంద, బాలకృష్ణతో భగవంథ్ కేసరి, రవితేజతో ధమాకా సినిమాలు ఆమెను మాస్ ఆడియెన్స్‌కు దగ్గర చేశాయి. ఇప్పుడు ఆమె శివకార్తికేయన్‌తో పారాశక్తి అనే పాన్ ఇండియా మూవీ చేస్తోంది.



కెరీర్ టర్నింగ్ పాయింట్ : 2024లో మోస్ట్ హైప్ కలిగిన సినిమాల్లో ఒకటైన గుంటూరు కారంలో మహేష్‌బాబుతో జతకట్టిన శ్రీలీలకు ఇది కెరీర్ టర్నింగ్ ప్రాజెక్ట్ అయింది. ఈ సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా స్పేస్ లేకపోయినా, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో అభిమానులను ఆకట్టుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం కమర్షియల్‌గా క్లాస్. మాస్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అవ్వడంతో, శ్రీలీల మార్కెట్ మరింత పెరిగింది.

పుష్ప 2 ''కిసిక్'' సాంగ్ తో నేషనల్ క్రేజ్ : అల్లు అర్జున్ నటించిన పుష్ప 2లో ''కిస్సిక్'' అనే స్పెషల్ సాంగ్‌కు శ్రీలీల చేసిన డాన్స్, గ్లామర్ ప్రెజెంటేషన్ ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది. ఈ సాంగ్ చూసి ఆమెకు బాలీవుడ్ ఆఫర్స్ వచ్చాయి. ఇక సోషల్ మీడియాలో ఈ పాట మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతోంది.

బాలీవుడ్ ఎంట్రీ కార్తిక్ ఆర్యన్‌తో రొమాంటిక్ డ్రామా : శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టబోతున్నారు. ఆమె తొలి హిందీ చిత్రం అనురాగ్ బసు దర్శకత్వంలో, కార్తిక్ ఆర్యన్ సరసన రూపొందనుంది. టైటిల్ ఇంకా నిర్ణయించకపోయినా ఇది ఓ డీప్ లవ్ స్టోరీగా ఉండబోతుందట. శ్రీలీలకి ఇది మరో లెవల్ టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు. ఈ సినిమా క్లిక్కయితే అమ్మడు బాలీవుడ్?లో కూడా మరింత బిజీగా మారే అవకాశం ఉంది. డాక్టర్‌గా కెరీర్ సామాజిక సేవా సంకల్పం : ఆడిషన్స్ షూటింగ్‌స్‌కి మధ్య చదువుని కూడా ఎప్పుడూ నిర్లక్ష్యం చేయని శ్రీలీల, 2021లో హైదరాబాద్?లోని అపోలో మెడికల్ కాలేజ్ నుంచి ఎంబీబీఎస్ డిగ్రీ పొందింది. ఆమె తల్లి స్వర్ణలత ప్రసిద్ధ గైనకాలజిస్ట్ కావడంతో, అమె ప్రేరణతో వైద్యవృత్తిలోకి అడుగుపెట్టింది. సినిమాలు చేస్తూనే అవసరమైనప్పుడు మెడికల్ కాంప్‌లలో సేవలందిస్తుండటం గొప్ప విషయం.


ఇద్దరు దివ్యాంగ పిల్లల దత్తత : 2022 ఫిబ్రవరిలో శ్రీలీల ఓ అనాథ ఆశ్రమాన్ని సందర్శించినప్పుడు, గురు, శోభిత అనే ఇద్దరు చిన్నారులను చూసి కీలక నిర్ణయం తీసుకుంది. వెంటనే వారిని దత్తత తీసుకుని జీవితాంతం వారికి సహాయపడాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని స్వయంగా మీడియాకు వెల్లడిరచిన శ్రీలీలపై అప్పట్లో దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి.



# మహిళలపై నాకున్న గౌరవం అది

బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని బ్లాగ్, ట్విట్టర్ ద్వారా అభిమానులకు తెలిజయేస్తుంటారు. తరచూ అభిషేక్‌ను ప్రశంసిస్తుంటారు. అతని నటనా ప్రతిభ గురించి షేర్ చేస్తుంటారు. అయితే ఈ విషయంలో మచ్చన్ పలు విమర్శలు ఎదుర్కొంటున్నారు. కుమారుడిని ప్రశంసించినట్లు జయాబచ్చన్, ఐశ్వర్యారాయ్‌ల ఎందుకు ప్రశంసించట్లేదని ఆయన్ను ట్రోల్ చేస్తున్నారు. తాజాగా ఇదే ప్రశ్నను ఓ అభిమాని అడగ్గా.. బిగ్‌బీ దానికి బదులిచ్చారు. ''అవును నేను అభిషేక్‌ను ఎప్పుడూ ప్రశంసిస్తూనే ఉంటాను. అలాగే నా భార్య జయాబచ్చన్, కోడలు ఐశ్వర్యను కూడా ప్రశంసిస్తాను. కాకపోతే వారిని మనసులోనే మెచ్చుకుంటుంటాను. అది నాకు మహిళలపై ఉన్న గౌరవం'' అని రిప్లై పెట్టారు. అభిషేక్‌కు అందరిపైనా ప్రేమ, గౌరవం ఎక్కువని బిగ్‌బీ అన్నారు. ఇక మరో యూజర్ అమితాబ్‌ను జల్సా వద్ద కలవడానికి వచ్చే అభిమానులను అవమానించడానికి ప్రయత్నించగా ఆయన దానికి గట్టిగా సమాధానమిచ్చారు. వారంతా నిరుద్యోగులు, అందుకే జల్సా వద్దకు వచ్చి ఎదురుచూస్తుంటారని ఆ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అలాంటప్పుడు మీరు వారికి ఉద్యోగం ఇవ్వండి. అయినా వారు నా ప్రేమలో గొప్ప ఉన్నతోద్యుగులే' అని స్పందించారు. తాజాగా అభిషేక్ నటించిన చిత్రం 'హౌస్‌ఫుల్ 5'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ స్పందనను సొంతం చేసుకుంది. దీనిలో అభిషేక్ నటనను ప్రశంసిస్తూ అమితాబ్ పోస్ట్ పెట్టారు. దీంతోనే కొందరు నెటిజన్లు బచ్చన్‌ను ట్రోల్ చేశారు.

# అంట్లాంటా ఎయిర్‌పోర్టులో టాలీవుడ్ యాక్టర్ కొడుకు మిస్సింగ్..



అమెరికా అట్లాంటాలో తెలుగు యువకుడు మిస్సయ్యాడు. రెండ్రోజుల క్రితం మిస్సైన తన కుమారుడి జాడ వెతికి పెట్టండంటూ యాక్టర్ శ్రీధర్ రెడ్డి కన్నీటి పర్యంతమవుతున్నాడు. అయితే మిస్సైన యువకుడి ఫోన్ ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు ఓ అమెరికన్ శ్రీధర్ రెడ్డి స్నేహితుడికి సమాచారమిచ్చాడు. అక్కడకు వెళ్లగా ఫోన్ లేదని తేలింది.. అంట్లాంటా ఎయిర్‌పోర్టులో ఓ తెలుగు యువకుడు మిస్సయ్యాడు. జూన్ 22న రాత్రి పది గంటలకు తన కొడుకు మనీష్‌వీడియో కాల్ చేశాడని.. తర్వాత కాంటాక్ట్‌లో లేడంటూ యాక్టర్ శ్రీధర్ రెడ్డి కన్నీటి పర్యంతమయ్యాడు. అయితే మిస్సైన యువకుడి ఫోన్ ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు ఓ అమెరికన్ శ్రీధర్ రెడ్డి స్నేహితుడికి సమాచారమిచ్చాడు. శ్రీధర్ రెడ్డి తన స్నేహితుడ్ని ఎయిర్‌పోర్టుకు పంపగా.. ఫోన్ లేదని తేలిందన్నారు. దయచేసి పోలీసులు లొకేషన్‌ను ట్రేస్ చేసి%ా% తన కుమారుడ్ని రక్షించాలని కన్నీళ్లతో వేడుకుంటున్నారు యాక్టర్ శ్రీధర్ రెడ్డి, అతని భార్య.. మనీష్ మిస్సింగ్‌పై తీవ్ర ఆందోళనలో ఉన్నారు తల్లిదండ్రులు. డబ్బుల కోసం ఎవరైనా కిడ్నాప్ చేశారా?. ఇంకేమైనా జరిగిందా.. అని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండియన్ ఎంబసీ, ఎన్ఆర్ఐలు.. తమ కుమారుడి ఆచూకి కోసం సహాయం చేయాలని యాక్టర్ శ్రీధర్ రెడ్డి కోరుతున్నారు. అయితే.. ఇప్పటికే.. కొడుకు మిస్సింగ్ పై ఫిర్యాదు చేశామని శ్రీధర్ రెడ్డి దంపతులు వెల్లడిరచారు.

# పెళ్లి చేసుకోను.. కానీ పిల్లలను కనాలని ఉంది

సినీరంగంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. నటిగా ప్రశంసలు అందుకున్న ఈ హీరోయిన్ ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. తెలుగు, హిందీ భాషలలో ఎక్కువగా స్పెషల్ పాటలతో పాపులర్ అయ్యింది. అయితే తాజాగా ఈ బ్యూటీ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. భారతీయ సినిమా పరిశ్రమలో నటీనటులుగా గురింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుంటారు. కానీ సినీప్రయాణం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. సినీరంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవడం అంత సులభం కాదు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మాత్రం ఎక్కువగా స్పెషల్ పాటలతోనే ఫేమస్ అయ్యింది. ఈ నటి మెగా బడ్జెట్ పాన్ ఇండియా చిత్రంలో స్పెషల్ సాంగ్ తో రచ్చ చేసింది. ఇది మాత్రమే కాదు ఆమె అనేక వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. కానీ ఆమె 'బిగ్ బాస్'లో కనిపించిన తర్వాతే మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం ఈ నటి వయస్సు కేవలం 27 సంవత్సరాలు. అంతేకాదు కొన్నాళ్లుగా ఆమె పేరు యువ క్రికెటర్‌తో ముడిపడి ఉంది. దుబాయ్‌లో జన్మించిన ఈ నటి 2023 తెలుగు సినిమా 'రావణాసుర'లో ప్రత్యేక పాటలో కనిపించింది. ఇందులో మాస్ మహరాజా రవితేజ ప్రధాన పాత్రలో నటించారు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. ఆమె పేరు ఈడెన్ రోజ్. దుబాయ్‌లో 20 ఆగస్టు 1998న జన్మించారు. ఆమె తల్లి కర్ణాటకకు చెందిన స్త్రీ. ఈడెన్ 20 సంవత్సరాల వయసులో 'గండి బాత్' అనే వెబ్ సిరీస్‌లో నటించింది. ఆ తర్వాత ఆమె గుడ్ గర్ల్- బ్రెడ్ నైట్‌లో కూడా కనిపించింది. పెద్ద డైరెక్టర్ అని నమ్మితే నడిరోడ్డులో అడుక్కునేలా చేశాడు.. హీరో యాక్షన్ లేదు.. విలన్స్ లేరు.. అయినా ఓటీటీలో సంచలనం.. ఈడెన్ రోజ్ తనను తాను భారతదేశపు కిమ్ కర్దాషియాన్ గా భావిస్తుంది. రావణాసుర' ఫ్లాప్ తర్వాత ఈడెన్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. గతేడాది 'బిగ్ బాస్ 18'లో వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. అయితే తాను క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్‌ను పిచ్చిగా ప్రేమిస్తున్నానని.. అతడిని మనసులో తన భర్తగా అంగీకరించానని.. అతడితో ఇద్దరు పిల్లలను కూడా ఊహించుకున్నానని తెలిపింది. ఈడెన్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. అలాగే తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని.. కానీ పిల్లలను మాత్రం కనాలని ఉందని.. అందుకే తను ఎగ్ ఫ్రీజ్ పద్ధతి ఫాలో కావాలనుకుంటున్నట్లు తెలిపింది. దీంతో ఇప్పుడు ఈడెన్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చనీయాశంగా మారాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# బ్యాడ్మింటన్ హబ్‌గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్ బ్యాడ్మింటన్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ బ్రాండ్ మెరువాలనే ఉద్దేశంతో నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చామని ఆయన అన్నారు.
హైదరాబాద్ బ్యాడ్మింటన్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ బ్రాండ్ మెరువాలనే ఉద్దేశంతో నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చామని ఆయన అన్నారు. మంగళవారం నిజాంపేట సమతానగర్‌లో ఎస్‌ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ స్టేడియాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒకప్పుడు క్రికెట్‌ను మాత్రమే క్రీడగా భావించేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పువచ్చింది. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారింది. హైదరాబాద్ అంటే బిర్యానీ గుర్తుకు వచ్చేది. ఇప్పుడు బిర్యానీతో పాటు బ్యాడ్మింటన్ చేరిపోయింది. గోపీచంద్, సింధు, సైనా, సాత్విక్‌సాయిరాజ్ లాంటి ప్లేయర్లు హైదరాబాద్ నుంచే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుంటూ చాలా మంది చిన్నారులు బ్యాడ్మింటన్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న పట్టుదలతో ముందుకెళుతున్నారు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.




# ఒలింపిక్ స్వర్ణానికి రూ 6 కోట్లు

రాష్ట్ర విజేతలకిచ్చే ప్రోత్సాహకాలు భారీగా పెంపు
తెలంగాణ ప్రభుత్వ కొత్త క్రీడా పాలసీలో నగదు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. గతంలో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిస్తే ఇచ్చే రూ 2 కోట్లను తాజా పాలసీలో రూ 6 కోట్లకు... తెలంగాణ ప్రభుత్వ కొత్త క్రీడా పాలసీలో నగదు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. గతంలో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిస్తే ఇచ్చే రూ.2 కోట్లను తాజా పాలసీలో రూ.6 కోట్లకు, ఆసియా క్రీడల్లో పసిడి పతకం గెలిస్తే ఇచ్చే రూ.30 లక్షలను రూ.3 కోట్లకు గణనీయంగా పెంచారు. ఇకపై ఒలింపిక్స్‌లో రజతానికి రూ.4 కోట్లు, కాంస్యానికి రూ.2 కోట్లు, ఆసియా క్రీడల్లో రజతానికి రూ. కోటిన్నర, కాంస్యానికి రూ.75 లక్షలు ఇవ్వనున్నారు. కామన్వెల్త్ క్రీడలకు గతంలో స్వర్ణానికి రూ.25 లక్షలు ఉండగా, తాజాగా రూ. కోటిన్నరకు పెంచారు. రజతానికి రూ.75 లక్షలు, కాంస్యానికి రూ.50 లక్షలు అందిస్తారు. సాధారణ క్రీడాకారులతో సమానంగా ఎలాంటి వ్యత్యాసం లేకుండా పారా అథ్లెట్లకు కూడా



ఇవే నగదు బహుమతులను అందించనున్నామని శాట్ చైర్మన్ శివసేనారెడ్డి చెప్పారు. అంతర్జాతీయ పోటీల్లో నిలకడగా రాణిస్తున్న క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఆర్థిక, శిక్షణ పరంగా సహాయం అందించేందుకు కాంపిటేటివ్ అండ్ హైపెర్ఫామెన్స్ స్పోర్ట్స్ బోర్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# రింకూ సింగ్ పెండ్లి వాయిదా!

టీమ్‌ఇండియా యువ క్రికెటర్ రింకూ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్ పెండ్లి వాయిదాపడినట్టు సమాచారం. గత నెలలో ఈ ఇద్దరి నిశ్చితార్థ వేడుక లక్నోలో ఘనంగా జరుగగా.. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఈ ఏడాది నవంబర్ 19న వీరి వివాహతేదీగా నిశ్చయించారు. టీమ్ఇండియా యువ క్రికెటర్ రింకూ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్ పెండ్లి వాయిదాపడినట్టు సమాచారం. గత నెలలో ఈ ఇద్దరి నిశ్చితార్థ వేడుక లక్నోలో ఘనంగా జరుగగా.. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఈ ఏడాది నవంబర్ 19న వీరి వివాహతేదీగా నిశ్చయించారు.
కానీ తాజా సమాచారం ప్రకారం రింకూ పెండ్లి వాయిదాపడ్డట్టు తెలుస్తున్నది. నవంబర్‌లో రింకూ క్రికెట్ కమిట్‌మెంట్‌లతో పెండ్లిని వాయిదా వేసుకున్నట్టు వినికిడి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి వివాహం జరుగనున్నట్టు రింకూ కుటుంబీకులు తెలిపారు.



# తేలిపోయిన భారత బౌలర్లు

- 371 పరుగులను ఛేదించిన ఇంగ్లండ్
- డకెట్ శతకం.. క్రాలే, రూట్ అర్ధసెంచరీలు
- తొలి టెస్టులో గిల్ సేన ఓటమి



తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్ లీడ్స్: తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్‌తో లాగేసుకుంది. 371 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన స్టోక్స్ సేన 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే ఐదు టెస్టుల సిరీస‌లో 10తో ముందంజ వేసింది. ఓపెనర్ డకెట్ (170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్‌తో 149) శతకానికి క్రాలే (65), రూట్ (53 నాటౌట్) అర్ధసెంచరీలు తోడు కావడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 82 ఓవర్లలో 373/5 స్కోరుతో నెగ్గింది. జేమీ స్మిత్ (44 నాటౌట్), స్టోక్స్ (33) సహకారం అందించారు. శార్దూల్, ప్రసిద్ధ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. మంగళవారం ఒక్క రోజే ఆతిథ్య జట్టు తమకు కావాల్సిన 350 పరుగులను రాబట్టడం విశేషం. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471, రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

చెమటోడ్చారు..: 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో 371 పరుగుల ఛేదన ఆరంభించిన ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలే భారత బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. తొలి గంట కాస్తఆచితూచి ఆడినా ఆ తర్వాత చెలరేగారు. ముఖ్యంగా డకెట్ దూకుడుగా కనిపించాడు. పేసర్ బుమ్రా మినహా సిరాజ్, ప్రసిద్ధ్, శార్దూల్ లయను అందుకోలేకపోయారు. అటు ఓపెనర్లు బుమ్రాను జాగ్రత్తగా ఆడేస్తూ మిగతా పేసర్ల ఓవర్లలో బౌండరీలతో స్కోరును పెంచారు. దీంతో తొలి సెషన్‌లో వికెట్ కోల్పోకుండా 96 పరుగులు సాధించింది.

డకెట్ శతకం: లంచ్ బ్రేక్ తర్వాత ఇంగ్లండ్ స్కోరులో మరింత వేగం పెరిగింది. అటు భారత్ సైతం నాలుగు వికెట్లు తీయగలిగింది. డకెట్ చకచకా ఫోర్లు బాదేస్తూ సెంచరీ వైపు సాగాడు. అయితే తను 97 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ వదిలేశాడు. ఈ టెస్టులో అతడు క్యాచ్‌లు వదిలేయం ఇది నాలుగోసారి. ఆ వెంటనే ఫోర్‌తో డకెట్ కెరీర్‌లో ఆరో శతకం పూర్తి చేశాడు. ఇక 41వ ఓవర్ సమయంలో వర్షం వల్ల 20 నిమిషాలపాటు అంతరాయం కలిగింది. ఆ తర్వాత భారత్ ఎదురుచూపులు ఫలించాయి. దాదాపు మూడు సెషన్ల పాటు విసిగించిన ఓపెనింగ్ జోడీని పేసర్ ప్రసిద్ధ్ విడదీశాడు. చక్కటి అవుట్ స్వింగర్‌తో క్రాలేను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ప్రసిద్ధ్ తన తర్వాతి ఓవర్‌లోనే పోప్ (8)ను బౌల్డ్ చేసి రిలీఫనిచ్చాడు. అటు డకెట్ మాత్రం ఎదురుదాడి సాగిస్తూ ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లు, జడేజా ఓవర్‌లో సిక్సర్‌తో ధాటిని చూపాడు. కానీ 55వ ఓవర్‌లో డకెట్, బ్రూక్ (0)లను వరుస బంతుల్లో వెనక్కి పంపిన శార్దూల్ గట్టి రఃలక్ ఇచ్చాడు. 59వ ఓవర్‌లో వర్షం రెండోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు టీ బ్రేక్‌ను ప్రకటించారు. అప్పటికి ఇంగ్లండ్ విజయానికి 102 పరుగుల దూరంలో ఉంది.

**ధనాధన్ ఆటతో:** ఆసక్తికరంగా ఆరంభమైన చివరి సెషన్‌లో రూట్‌స్టోక్స్ జోడీ అడపాదడపా బౌండరీలతో లక్ష్యం వైపు సాగింది. అటు ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్న స్టోక్స్ ఐదో వికెట్‌కు 49 పరుగులు జోడిరచి జడేజాకు చిక్కాడు. ఇక ఆ తర్వాత రూట్‌కు జత కలిసిన జేమీ స్మిత్ ధనాధన్ ఆటతీరుతో విజయాన్ని ఖాయం చేశాడు. కొత్త బంతిని తీసుకున్నాక మరింత చెలరేగిన తను 82వ ఓవర్‌లో 4,6,6తో 18 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

**స్కోరుబోర్డు**

**భారత్ తొలి ఇన్నింగ్స్:** 471బీ
**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్:** 465బీ
**భారత్ రెండో ఇన్నింగ్స్:** 364
**ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్:** క్రాలే (సి) రాహుల్ (బి) ప్రసిద్ధ్ 65బీ డకెట్ (సి సబ్) నితీశ్ (బి) శార్దూల్ 149బీ పోప్ (బి) ప్రసిద్ధ్ 8బీ రూట్ (నాటౌట్) 53బీ బ్రూక్ (సి) పంత్ (బి) శార్దూల్ 0బీ స్టోక్స్ (సి) గిల్ (బి) జడేజా 33బీ స్మిత్ (నాటౌట్) 44బీ ఎక్స్‌ట్రాలు: 21బీ మొత్తం: 82 ఓవర్లలో 373/5. వికెట్ల పతనం: 1188, 2206, 3253, 4253, 5302. బౌలింగ్: బుమ్రా 193570బీ సిరాజ్ 141510బీ జడేజా 2411041బీ ప్రసిద్ధ్ 150922బీ శార్దూల్ 100512

**టీమిండియాను వదలని డకెట్.. జిడ్డులా తగులుకున్నాడు!**

ఒక ఇంగ్లండ్ బ్యాటర్ భారత జట్టును జిడ్డులా తగులుకున్నాడు. టీమిండియాతో మ్యాచ్ అంటే చెలరేగే ఈ ఇంగ్లీష్ ఓపెనర్.. లీడ్స్ టెస్ట్‌లోనూ నిలకడగా రాణిస్తూ మనకు విజయాన్ని దూరం చేసే పనిలో పడ్డాడు. ఇంగ్లండ్‌తో ఢీ అంటే ఢీ అంటూ తలపడిన టీమిండియా.. ఐదో రోజు మాత్రం తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. ప్రత్యర్థి బ్యాటర్లను ఔట్ చేయడంలో విఫలమవుతోంది. ముఖ్యంగా ఓ బ్యాటర్ మన బౌలర్లతో ఆటాడుకుంటున్నాడు. బౌండరీల మీద బౌండరీలు కొడుతూ మెన్ ఇన్ బ్లూను భయాందోళనలకు గురిచేస్తున్నాడు. అతడే ఇంగ్లీష్ ఓపెనర్ బెన్ డకెట్. భారత్ నుంచి మ్యాచ్‌ను దూరం చేస్తున్నాడీ ఆతిథ్య జట్టు బ్యాటర్.

**దూకుడు మంత్రంతో..**

తొలి టెస్ట్ ఆఖరి రోజు ఆరంభం నుంచి దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నాడు బెన్ డకెట్. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో డిఫెన్స్‌కు వెళ్లినా.. ఇతర బౌలర్లను మాత్రం శిక్షించాడీ ఓపెనర్. వరుస ఫోర్లతో భయపెట్టాడు. శతకం బాదిన డకెట్.. ఇప్పుడు 126 బంతుల్లో 105 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇందులో 14 బౌండరీలు ఉన్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులతో సత్తా చాటిన ఓపెనర్.. ఇప్పుడు సెంచరీతో చెలరేగాడు. మరో ఓపెనర్ జాక్ క్రాలే (121 బంతుల్లో 59 నాటౌట్)తో కలసి స్కోరు బోర్డును అతడు పరుగులు పెట్టిస్తున్నాడు. ప్రస్తుతం వికెట్లేమీ కోల్పోకుండా 181 పరుగులతో ఉంది ఇంగ్లండ్. డకెట్‌క్రాలే జోరు చూస్తుంటే ఇద్దరే కథ ముగించేలా కనిపిస్తున్నారు. వాళ్లను గానీ ఔట్ చేయకపోతే భారత్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. డకెట్ ఇలా తగులుకున్నాడేంటి అంటూ టీమిండియా ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా అతడ్ని ఔట్ చేయాలని కోరుతున్నారు. మ్యాచ్ పోయినా డకెట్‌ను వదలొద్దని చెబుతున్నారు.

# అమ్మాయిల రికార్డు విజయం

భారత్ 13-0 మంగోలియా ప్రతిష్టాత్మక మహిళల ఏఎఫ్‌సీ ఏషియన్ కప్‌లో భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. మంగళవారం 700వ వార్షికోత్సవం జరుపుకున్న చారిత్రక చియాంగ్ మాయి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 13-0 తేడాతో ఆతిథ్య మంగోలియాపై రికార్డు విజయం సాధించింది.
ప్రతిష్టాత్మక మహిళల ఏఎఫ్‌సీ ఏషియన్ కప్‌లో భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. మంగళవారం 700వ వార్షికోత్సవం జరుపుకున్న చారిత్రక చియాంగ్ మాయి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 13-0 తేడాతో ఆతిథ్య మంగోలియాపై రికార్డు విజయం సాధించింది. ఆది నుంచే తమదైన జోరు కనబరిచిన భారత అమ్మాయిలు.. మంగోలియాను చిత్తుగా ఓడిరచారు. మ్యాచ్ మొదలైనప్పటి నుంచి బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకున్న టీమ్‌ఇండియా.. మంగోలియా డిఫెన్స్‌ను కకావికలు చేసింది. యువ ట్కస్టైకర్ ప్యారీ ఐదు గోల్స్‌తో భారత భారీ విజయంలో కీలకమైంది. తెలంగాణకు చెందిన గుగులోతు సౌమ్య రెండు గోల్స్ చేయడంతో పాటు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ప్రియదర్శిని మరో రెండు గోల్స్ చేయగా, సంగీత, రింపా హల్దార్, మాళవిక, గ్రేస్ దాంగ్మయి ఒక్కో గోల్ చేశారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌లో ఈనెల 29న తిమోర్ లెస్టెతో తలపడుతుంది.



# వింబుల్డన్‌లో ముగిసిన భారత్ పోరు

వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి భారత యువ ప్లేయర్ సుమిత్ నాగల్ నిష్క్రమించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో నాగల్ 26, 64, 62తో గులియో జెపెరీ (ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి భారత యువ ప్లేయర్ సుమిత్ నాగల్ నిష్క్రమించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో నాగల్ 26, 64, 62తో గులియో జెపెరీ (ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. తన(294) కంటే ఎక్కువ ర్యాంక్‌లో ఉన్న గులియో(353)కు నాగల్ దీటైన పోటీనివ్వలేకపోయాడు. 26తో తొలి సెట్‌ను చేజార్చుకున్న నాగల్..రెండో సెట్‌లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో వరుస గేముల్‌ను కోల్పోయిన ఈ యువ



ప్లేయర్ సెట్‌తో పాటు మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. దీంతో సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసినట్లయ్యింది. మరోవైపు డబుల్స్‌లో రోహన్ బోపన్న, యూకీ బాంబ్రీ, శ్రీరామ్ బాలాజీ.. భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in